రైతుల అభివృద్ధికి కృషి చేస్తా



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

బంట్వారం, ఫిబ్రవరి 21 : రైతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా మేకల సంతను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాట మేరకు బంట్వారం పరిసర గ్రామాల రైతుల సౌకర్యార్థం మేకల సంతను ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభం రోజే మార్కెట్‌లో మూడులక్షల నుంచి నాలుగు లక్షల లావాదేవీలు జరగడం సంతోషకరమన్నారు. ఇంత మొత్తంలో సంతలో లావాదేవీలు జరిగితే మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, డైరెక్టర్లు పోచారం యాదగిరి, ఇసాక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం, నాయకులు మాల మొగులయ్య, వెంకటయ్య, ఆలంపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఘసీయొద్దీన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలను నమోదు చేయాలి

విద్యార్థుల ప్రతిభను తెలుసుకుంటున్న ఎంఈవో వెంకట్

దోమ, ఫిబ్రవరి 21: తరగతి వారీగా విద్యార్థుల వివరాలను వంద శాతం ఎన్‌రోల్‌మెంట్ పూర్తి చేయాలని దోమ మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. మండల పరిధిలోని రాకొండ ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఎంఈవో వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఏ-1, ఎస్ఏ-1, ఎఫ్ఏ-3లతో పాటుగా మిడ్‌లైన్,ఆన్‌లైన్ ఎంట్రీలను పూర్తి చేయడంతో పాటుగా బడికి రాని విద్యార్థుల వివరాలు, టీఎల్ఎంతో బోధన, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడం వంటి వాటిని తూచా తప్పకుండా పాటించాలని ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభను అడిగి తెలుసుకున్నారు.

వృద్ధురాలిపై లైంగిక దాడికియత్నం

సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి గుర్తింపు..అరెస్ట్

యాచారం, ఫిబ్రవరి21: మతిస్థిమితం లేని ఓ వృద్ధురాలిపై ఓ వ్యక్తి లైంగికదాడికి యత్నించిన ఘటన రెండు నెలల తరువాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాల్‌లో చోటు చేసుకున్నది. సీఐ నరసింహారావు, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. ఓ వృద్ధురాలు (62) కొంత కాలంగా మానసిక వ్యాధితో బాధ పడుతున్నది. మాల్‌లో ఉంటూ జీవనం కొనసాగిస్తుంది. ఆమెకు మతిస్థిమితం లేక మాల్ మార్కెట్‌లో అడుక్కుంటూ కాలం వెళ్లదీస్తున్నది. ఆమె మాల్‌లో ఉన్న ఎస్‌బీఐ బ్యాంకు పరిసరాల్లో తిరుగుతూ ఆ బ్యాంకు వద్దనే రాత్రిపూట పడుకునేది. మర్రిగూడకు చెందిన పోలె శ్రీశైలం(25) మాల్‌లోని ఓ హోటల్‌లో పని చేస్తున్నాడు. మతి స్థిమితం లేని వృద్ధురాలిపై గత డిసెంబర్‌లో శ్రీశైలం లైంగికదాడి యత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆమె ప్రతిఘటించడంతో అగంతకుడు అక్కడి నుంచి వెంటనే పరారయ్యాడు. బాధిత మహిళకు ఇటీవల గాయం కావడంతో స్థానికులు, బ్యాంకు సిబ్బంది ఆమెను తీసుకెళ్లి తన కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆమె ఇటీవలే గతాన్ని గుర్తుకు తెచ్చుకొని డిసెంబర్‌లో తనపై జరిగిన లైంగిక దాడి విషయాన్ని తన కుటుంబ సభ్యులకు వివరించింది. దీంతో కుటుంబ సభ్యులు నాలుగు రోజుల క్రితం యాచారం పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ముమ్మర దర్యాప్తు కొనసాగించారు. మాల్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. వాటి ఆధారంగా నిందితుడు మాల్‌లో ఓ హోటల్‌లో పని చేస్తున్నట్లు గుర్తించారు. శ్రీశైలంను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసుల విచారణలో నిందితుడు తను చేసిన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడిని శనివారం రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కేశంపేట, ఫిబ్రవరి 21: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన కేశంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన చెవిటి ప్రవీణ్(28) జీటీపీఎల్ కేబుల్ నెట్‌వర్క్‌లో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా ఈ నెల 13న అల్వాల గ్రామ సమీపంలో కేబుల్ వైర్ సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గాయపడ్డాడు. చికిత్స కోసం షాద్‌నగర్ కమ్యూనిటీ దవాఖానకు తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం ఉస్మానియాకు తీసుకెళ్లారు. వారం రోజులపాటు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశాడన్నారు. మృతుడి తండ్రి జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరహరి తెలిపారు.

పంట సాగు పద్ధతులపై అవగాహన

సామాజిక చిత్రపటాన్ని పరిశీస్తున్న ఏరువాక కేంద్ర కో ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ యమున వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ధారూరు, ఫిబ్రవరి 21: వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు సూచించిన సాగు విధానాలను పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చని ఏరువాక కేంద్ర కో ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ధారూరు మండల పరిధిలోని కెరెళ్లి గ్రామంలో డాక్టర్ యమున, ఏఈవో సంతోష్‌కుమార్‌లతో కలిసి వ్యవసాయ శాఖ కళాశాలలో నాలుగో సంవత్సరం చదవుతున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతుల పంటపొలాలను సందర్శించి పంట సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కళాశాల విద్యార్థులు సర్వే నిర్వహించి సామాజిక చిత్రపటాన్ని చిత్రించారు. గ్రామంలో రైతులు సాగుచేస్తున్న వివిధ రకాల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటల సాగుకు తీసుకుంటున్న మెళకువలు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వివిధ వనరులు, నేల రకాలు వాటి స్వభావం పండించాల్సిన పంటల గురించి రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు చేశారు. ఈ సాంకేతిక పద్ధతులను పాటించడం ద్వారా రైతులు తమ పంటలకు రక్షణ కల్పించి మంచి దిగుబడిని పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

రేపు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

వికారాబాద్, ఫిబ్రవరి 21: తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే 5వ తరగతి నుంచి 9వ తరగతికి గల గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని మోమిన్ పేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉషా కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఈ నెల 23న నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ సెంటర్ విషయంలో కాస్త ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. ఎందుకంటే ఏ ప్రాంతానికి కేటాయించిన గురుకుల పాఠశాలలు ఆ ప్రాంతంలో లేవుకాబట్టి తల్లిదండ్రులు ముందుగానే గమనించి పరీక్ష సెంటర్ ని తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షకు వచ్చే టప్పుడు హాల్ టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్, ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9 గంటలకు ఎగ్జామ్ సెంటర్ కి చేరుకోవాలన్నారు. (మోమిన్ పేట్ గురుకుల పాఠశాల) వికారాబాద్ పరిధిలోని బూరుగుపల్లి నందు పాత కలెక్టరేట్ ఆఫీస్ లో ఉన్నదని తెలిపారు.

లారీని ఢీకొట్టిన మట్టి టిప్పర్

పరిగి, ఫిబ్రవరి 21: రోడ్డు దాటుతున్న లారీని మట్టి లోడ్‌తో ఉన్న టిప్పర్ ఢీకొట్టిన సంఘటన పరిగిలో గురువారం అర్ధరాత్రి జరిగింది. పరిగి శివారులోని ఏబీఎస్ ప్లాజా వద్ద లారీ రోడ్డు దాటుతుండగా మట్టి లోడ్‌తో వస్తున్న టిప్పర్ ఢీ కొన్నది. ఈ సంఘటనలో టిప్పర్ ముందు భాగం నుజ్జు నుజ్జుగా మారింది. టిప్పర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను స్థానికులు బయటకు తీశారు. అర్ధరాత్రి సమయంలో మట్టి లోడ్‌తో అతివేగంగా వస్తున్న టిప్పర్ ఢీకొట్టడం వల్లే ఈ సంఘటన జరిగినట్లు తెలిసింది. లారీ డ్రైవర్ పరారయ్యారు. ఇదిలావుండగా టిప్పర్‌లోని మట్టిని రోడ్డు పక్కనే పోయించి చదును చేయించడం గమనార్హం.

అనుమానాస్పద స్థితిలో

వ్యక్తి మృతి

కొత్తూరు, ఫిబ్రవరి 21: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్‌లోని ఎస్ఐఎల్ పరిశ్రమ వద్ద శుక్రవారం జరిగింది. కొత్తూరు ఎస్ఐ జి శ్రీనివాస్ వివరాల ప్రకారం.. గురువారం ఉదయం తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం (53) లోడ్ కోసం హెచ్ఐఎల్ కంపెనీకి వచ్చాడు. అయితే శుక్రవారం ఉదయం కంపెనీ పైప్స్ స్టోరేజీ పక్కన ఉన్న ప్రహరీ పక్కన పడిపోయి ఉన్నాడు. గమనించిన తోటి డ్రైవర్ బహిర్భూమి కోసం వెళ్తూ పడిపోయి చనిపోయాడని చెప్పారు. మృతుడి శరీరంపై ఎలాంటి గాయాలు లేవు. మృతుడి తోటి డ్రైవర్ దురై రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. అయితే మృతుడు సుబ్రహ్మణ్యం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని దురై రాజు తెలిపారు.

టీబీకి భయపడొద్దు..



దాదాపూర్ సబ్ సెంటర్‌లో టీబీ పేషెంట్లతో వైద్య సిబ్బంది

దోమ, ఫిబ్రవరి 21: టీబీ వ్యాధి గ్రస్తులకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని దోమ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు రజిత అన్నారు. మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ సబ్ సెంటర్‌లో శుక్రవారం టీబీ వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరి కైనా రెండు వారాలకు మించి దగ్గు రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, తెమడలో రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తే వారు ఉచితంగా వైద్య పరీక్షలు చేసుకోవచ్చని తెలిపారు. దాదాపూర్‌లో నిర్వహించిన టీబీ క్యాంపులో 25 మంది శాంపిల్స్ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. టీబీ పేషెంట్లకు ప్రతి నెల పౌష్టికాహారం కోసం వెయ్యి రూపాయాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయలక్ష్మి,సూపర్‌వైజర్ వజ్రమాల, టీబీ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ గోపాల్, హెల్త్ విజిటర్ రాజూనాయక్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశావర్కర్లు మాధవి, లక్ష్మి, గౌరమ్మ,అంజమ్మ,యాదమ్మ పాల్గొన్నారు.

బాధితులకు పాగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి

ఆదిబట్ల, ఫిబ్రవరి 21: చోరీకి గురైన సెల్‌ఫోన్లను ఆదిబట్ల పోలీసులు వెతికి పట్టుకుని ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు శుక్రవారం అప్పగించారు. ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 29 మంది బాధితులు ఆదిబట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు వాటిని రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్, రాజు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొన్న ఆటో..దంపతులకు తీవ్ర గాయాలు

యాలాల, ఫిబ్రవరి21: పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన తోపాజీ నర్సమ్మ బంధువులతో కలసి తాండూరు వచ్చేందుకు మంబాపూర్ వద్దకు వచ్చింది. వికారాబాద్ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు ఎండుమిర్చి బస్తాతో ఎక్కింది. ఆధార్‌కార్డు మరిచిపోవడంతో కండక్టర్ టిక్కెట్ ఇచ్చాడు. కొద్ది చేపటికే మిర్చి ఘాటు వస్తుందని బస్సు నుంచి కిందకు దించేశారు. ఆమె కండక్టర్‌తో వాదనకు దిగింది. చివరకు భర్త చంద్రప్పకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పడంతో చంద్రప్ప నర్సమ్మతో కలిసి బైక్‌పై తాండూరు చేరుకొన్నారు. మెట్రో మనీల హోటల్ ముందు వీరి బైక్‌ను ఆటో ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని బంధువులు స్థానిక బాలాజీ నర్సింగ్ హోంలో చేర్పించారు. కండక్టర్ నిర్వాకం వల్లే తమకు ఈ విధమైన పరిస్థితి వచ్చిందని, కండక్టర్‌పై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

బంగారు ఆభరణాలు చోరీ చేసిన దొంగ అరెస్టు

ఆమనగల్లు, ఫిబ్రవరి 21: ఆమనగల్లు పట్టణం గాంధీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న రొయ్యల లక్ష్మమ్మ ఇంట్లో బంగారు అభరణాలను చోరీ చేసిన దొంగను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 9.2 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమనగల్లు ఎస్సై వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం జనవరి 30న ఆమనగల్లు పట్టణం గాంధీనగర్‌లోని రొయ్యల లక్ష్మమ్మ ఇంట్లో దొంగలు ప్రవేశించి అల్మారాను పగులగొట్టి 9.2 తులాల బంగారు అభరణాలను దొంగిలించారు. లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. షాద్‌నగర్ ఏసీపీ ఉత్తర్వుల మేరకు ఆమనగల్లు ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులు ఆమనగల్లు బస్టాండ్‌లో నేనావత్ చంద్రమోహన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా బంగారు అభరణాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద ఉన్న 9.2 తులాల బంగారు అభరణాలు స్వాధీనం చేసుకుని రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై వెంకటేశ్, కానిస్టేబుల్స్ రఘునాయక్, శివలను సీఐ ప్రమోద్‌కుమార్ అభినందించారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం

కులకచర్ల, ఫిబ్రవరి 21: కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్‌వో దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారికి సంబంధించిన భాషను గౌరవించాలన్నారు. వారి వారి మాతృభాషను గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు భాషాదినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వారానికి ఒక రోజు స్నాక్స్ అందజేస్తా

కులకచర్ల, ఫిబ్రవరి 21: రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారానికి ఒక రోజు స్నాక్స్ అందిస్తానని అడ్వకేట్ నర్సింహులుయాదవ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26న పాఠాల విద్యార్థులకు వారానికి ఒక రోజు స్నాక్స్ అందిస్తానని తెలిపిన మేరకు ప్రతి వారం స్నాక్స్ అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు శేరి శ్రీనివాస్‌యాదవ్, బాల్‌రాజ్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, డోయిని కృష్ణ, మహేశ్, బుగ్గన్నయాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు : ఎమ్మెల్యే

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ, ఫిబ్రవరి 21: ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించే దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. దోమ మండల పరిధి లోని శివారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మొదటి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా దోమ మండలంలో ఎంపిక చేసిన శివారెడ్డిపల్లి గ్రామంలో పూర్తి స్థాయిలో అర్హులైన లబ్ధిదా రులకు ఇండ్లు కట్టించి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిం దన్నారు. రాబోయే నాలుగేండ్లలో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి, రాములు నాయక్,యువ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ లభ్యం

ఆదిబట్ల, ఫిబ్రవరి 21: అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ కనుగొని తన తల్లి దండ్రుల చెంతకు ఆదిబట్ల పోలీసులు చేర్చారు. సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొంగుళూరులోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని ఈ నెల 16న కళాశాలకు వెళ్లి అదృశ్యమైంది. దీంతో వెంటనే బాలిక తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం సమాచారం అందచేశారు. తల్లి దండ్రులు తమ బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆదిబట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి బాలిక ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి బాలికను అప్పగించారు.

యువతి అదృశ్యం

కడ్తాల్, ఫిబ్రవరి 21: దవాఖానాకు వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దెలకుంట తండాలో చోటు చేసుకుంది. సీఐ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెల కుంట తండాకు చెందిన నున్సావత్ సరళ(30) ఆరోగ్యం బాగలేదని కడ్తాల్ వెళ్లి దవాఖానలో చూయించుకోని వస్తానని ఈ నెల 16న ఇంటి నుంచి వెళ్లింది. తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో అందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆచూకీ నిమిత్తం ఐదు రోజులగా చుట్టు పక్క ల బంధువుల ఇళ్లతో పాటు సమీప గ్రా మాల్లో వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదు. ఫోన్ చేసిన స్విచ్ఛాఫ్ అని వస్తోంది. సరళ తల్లి నీలా శుక్రవారం కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజే యునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Jadhav Ramesh S/o Jadhav Chander, age 25 years,Occ: Business, R/o H.No.5-97, Deeplanaik Thanda, Regadimailaram, Bomraspet Mandal, Vikarabad Dist ., **Applicant/ Borrower/ Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing house No.1-5A/97, admeasuring 116.99 Sq.yrds situated at Moodu Mamilla Thanda, H/o Regadimailaram, Deeplanaik Thanda Village, Bomraspet Mandal, Vikarabad Dist ., **Bounded by: East:** Open place & Road, **West:** House of Redya Naik, **North:** Open place of Gopal Naik, **South:** open place of Pendya Naik.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, మా క్లయింట్లు దిగువ తెలిపిన వ్యవసాయ ఆస్తిని (1) శ్రీమతి మార్ @ మార్ని లక్ష్మమ్మ భర్త రాములు మరియు (2) శ్రీ మార్ @ మార్ని రాములు తండ్రి ఎం.సాపయ్య వారి నుండి కొనుగోలు చేయదలిచారు.

ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు సదరు ఆస్తి లేదా అందలి ఏదేని భాగంలో ఏదేని హక్కు, టైటిల్, క్లెయిం లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేదీనుండి ఏడు (7) రోజులలోగా మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సదరు క్లెయింను వ్రాతపూర్వకంగా దిగువ సంతకందారుకు తెలియజేయవలెను, లేనిపో సదరు ఆస్తిపై ఎలాంటి క్లెయింలు లేవని భావించబడును మరియు మా క్లయింట్లు సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎలాంటి మూడవ పార్టీ క్లెయింలు లేదా అభ్యంతరాలు లేదా వివాదాలు లేవని భావించి పైన తెలిపిన సదరు యజమానితో అమ్మకం లావాదేవీతో ముందుకు సాగుతారు మరియు ఆతరువాత ఎలాంటి క్లెయింలు లేదా అభ్యంతరాలు అనుమతించబడవు.

ఆస్తి-I (శ్రీమతి మార్ @ మార్ని లక్ష్మమ్మకు చెందినది)

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా జిల్లా, కందుకూర్ మండలం, చిప్పల్‌పల్లె గ్రామంలో ఎక.2-36 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు, (A) సర్వే నెం.162/AA/2లో ఎక.1-00 గుంటలు, సరిహద్దులు: ఉత్తరం: అంబటి జంగయ్య భూమి, దక్షిణం: కసోజు బ్రహ్మయ్య భూమి, తూర్పు: మార్ రాములు భూమి, పడమర: బండ్లగూడ ఆండాలు భూమి.

(B) సర్వే నెం.162/AA/1లో ఎక.1-36 గుంటలు, సరిహద్దులు: ఉత్తరం: మాధవి భూమి, దక్షిణం: పాలెమోని క్రిష్ణయ్య భూమి, తూర్పు: కసోజు శ్రీనివాస్ మరియు పద్మమ్మ భూమి, పడమర: బండ్లగూడ ఆండాలు భూమి.

ఆస్తి-II (శ్రీ మార్@ మార్ని రాములుకు చెందినది)

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా జిల్లా, కందుకూర్ మండలం, చిప్పల్‌పల్లె గ్రామంలో సర్వే నెం.160/AA/2లో ఎక.0-20 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: శ్రీనివాస్ భూమి, తూర్పు: కసోజు బాలమణి మరియు నాగేశ్ భూమి, పడమర: క్రిష్ణయ్య భూమి.

ఎస్.చక్రపాణి, ఎమ్.తరుణ్

అడ్వకేట్స్, ఫ్లాట్ నెం.101, క్రిష్ణవేణి ప్లైడ్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.204, కమలపురి కాలనీ, యూసఫ్‌గూడ, హైదరాబాద్-500073, సెల్ నెం.: 9441219659
హైదరాబాద్, తేది: 21.02.2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

భార్య ఉండగానే మరో మహిళతో..

రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య

ఉస్మానియా యూనివర్సిటీ: మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ జానకీరామ్‌ను అతడి భార్య శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. జానకీరామ్ తో పాటు సదరు మహిళను బంధువులు చితకబాదారు. పోలీసులు, బాధితురాలి వివరాల ప్రకారం.. జీహెచ్ఎంసీలో అడ్మిన్ విభాగంలో జాయింట్ కమిషనర్ గా పని చేస్తున్న జానకీరామ్ గత కొంతకాలంగా విధి నిర్వహణ అని చెబుతూ ఇంటి నుంచి వెళ్తూ సరిగా ఇంటికి రావడం లేదు. దాంతోపాటు ఫోన్లు సైతం ఎక్కువగా మాట్లాడుతుండడంతో భార్యకు అనుమానం వచ్చింది. దీంతో భర్తపై నిఘా పెట్టిన ఆమె.. వారసిగూడలో ఒక అపార్ట్‌మెంట్లో త